
MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 354 | సోమవారం 24 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## రాగల 48 గంటల్లో బంగాళాఖాతంలో తుపాను

- హిందూ మహాసముద్రంలో ఒకేసారి క్రియాశీలకమైన మూడు వ్యవస్థలు
- తమిళనాడులోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- రాబోయే కొద్ది రోజుల పాటు కొనసాగనున్న భారీ వర్షాలు
- శనివారం నుంచి ఏపీ దక్షిణ కోస్తాపై ప్రభావం!

# తిరుచానూరులో వైభవంగా రథోత్సవం

## భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  తిరుపతి**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం రథోత్సవం కన్నులపండుగగా జరిగింది. ఉదయం 09.15 గంటలకు ధనుర్ లగ్నంలో రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తుల కోరికలు సిద్ధిస్తాయని విశ్వాసం. రథోత్సవం ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగారించిన పాలకడలి గారాలపట్టిని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది.రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేస్తారు.రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. రథోత్సవంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులుబాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, అర్చకులు, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సీజేఐ ప్రమాణస్వీకారానికి రాహుల్‌గాంధీ రాకపోవడం సిగ్గుచేటు

- సీజేఐ ప్రమాణస్వీకారానికి ప్రభుత్వం నుంచి అందరు ప్రముఖులు హాజరయ్యారు
- కానీ ప్రతిపక్ష నుంచి రాహుల్‌గాంధీగానీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేగానీ

# జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు

క్యూఆర్ కోడ్ తో ఇచ్చే కార్డులో 25 రకాల వివరాలు

ఆ మేరకు చర్యలు తీసుకోవాలి

అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  అమరావతి**

రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెని౦ి ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలి. - మిగతా3లో



### కోటిసంతకాల సేకరణ

# విజయవంతం

- టీడీపీ అవినీతి చాలా పెద్దది
- టీడీపీకి ఓటు వేసిన వారు, ఆ పార్టీ సానుభూతిపరులు కూడా కోటి సంతాకాల్లో భాగమయ్యారు
- పేదవర్గాల పిల్లలు డాక్టర్లు కావాలన్న కలలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూపం ఇచ్చింది
- జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకు వచ్చింది.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  తిరుపతి**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ విజయవంతంగా ముగిసిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన పార్టీలకు అతీతంగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పారు. టీడీపీకి ఓటు వేసిన వారు, ఆ పార్టీ సానుభూతిపరులు కూడా కోటి సంతాకాల్లో భాగమయ్యారని పేర్కొన్నారు. పేదవర్గాల పిల్లలు డాక్టర్లు కావాలన్న కలలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూపం ఇచ్చిందని అన్నారు. - మిగతా3లో

# రైతే రాజు.. ఏపీ నినాదం ఇదే



అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబు రైతుపక్షం విడవలేదు

రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభోత్సవంలో మంత్రి అచ్చెన్నాయుడు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  ఘంటశాల/కృష్ణాజిల్లా**

రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళుతోందని వ్యవశాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సోమవారం కృష్ణ జిల్లా, ఆవనిగడ్డ నియోజకవర్గంలోని ఘంటశాల గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఆవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మండలి బుద్ధప్రసాద్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఘంటశాల గ్రామంలో రైతులకు పంచసూత్ర ప్రణాళిక ఉద్దేశాన్ని, ఉపయోగాలను మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ముఖ్యంగా నీటి భద్రత, - మిగతా3లో



## భారత్‌కు రష్యా బంపరాఫర్

- అమెరికా ఆంక్షలు..
- భారీ డిస్కౌంట్‌తో భారత్‌కు రష్యా చమురు
- నవంబర్ 21 నుంచి రష్యా సంస్థలపై అమెరికా ఆంక్షలు
- గత రెండేళ్లలో ఎన్నడూ లేనంత తగ్గింపుకు చమురు
- బ్యారెల్‌కు ఏడు డాలర్ల వరకు తగ్గింపు ధర

# గత ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసింది

కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు: పవన్ కల్యాణ్

తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ ట్వీట్

వైసీపీ హయాంలో టీటీడీ బోర్డు భక్తుల మనోభావాలను గాయపరిచిందని మండిపాటు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి  తిరుమల**

తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వంపై, అప్పటి టీటీడీ బోర్డుపై సంచలన ఆరోపణలు చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. గత ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని, వారి నమ్మకానికి ద్రోహం చేశారని తీవ్రంగా విమర్శించారు. “తిరుమల కేవలం ఆలయం కాదు, అది మన భక్తికి మూలం. ప్రగాఢ విశ్వాసంతో - మిగతా3లో

# గోదావరి జిల్లాలపైనే దృష్టంతా

**కాకినాడ :** జనసేన బలోపేతంపై దృష్టి పెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలం పెంచుకునేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ప్రధానంగా కొన్ని ఎంపిక చేసుకున్న జిల్లాల్లో పార్టీని మరింత విస్తృతం చేయాలని చూస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారు. సుదీర్ఘ పోరాటం తర్వాత ఏపీలో అధికారంలోకి రాగలిగారు. కూటమిలో కీలక భాగస్వామిగా మారారు. అయితే ఇప్పుడే బలపడేందుకు సరైన సమయం అని భావించి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి కమిటీ నుంచి జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే గత ఏడాది అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రస్థాయి కమిటీని ప్రకటించారు. అయితే ఈసారి గ్రామ కమిటీలను సైతం ఏర్పాటు చేస్తుండడం విశేషం. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పవన్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గడిచిన ఎన్నికల్లో 100 స్ట్రైక్ రేట్ తో జనసేన విజయం సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించింది. నామినేటెడ్ పదవుల్లో సైతం ప్రాతినిధ్యం తగ్గించుకుంది. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం సత్తా చాటాలని చూస్తోంది. అందుకే గ్రామ, మండల కమిటీలకు ప్రాధాన్యమిస్తోంది. ఇటీవల పార్టీ కేంద్ర కార్యాలయ బృందం వివిధ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు, వీర మహిళలకు సమావేశాలు నిర్వహించింది. క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు, సూచనలను స్వీకరించింది. ఈ డేటాను ఆధారంగా చేసుకుని కమిటీల కూర్పును రూపొందిస్తున్నారు. దిగువ స్థాయి కార్యకర్తల మనోభావాలను సైతం తెలుసుకునే ప్రయత్నం చేశారు.ప్రస్తుతం ఉభయ గోదావరి జిల్లాలతో పాటు విశాఖలో



జనసేనకు ప్రాతినిధ్యం ఉంది. అందుకే ఈసారి రాయలసీమతో పాటు కోస్తా జిల్లాలపై దృష్టి పెట్టాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ప్రధానంగా ఉమ్మడి పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలపై పవన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అక్కడి నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి కార్యక్రమాలను వేగవంతం చేయాలని పవన్ భావిస్తున్నారు. కేవలం ఎన్నికల సమయంలో పార్టీ శ్రేణుల సహాయం తీసుకోవడమే కాదు.. పార్టీ బలాన్ని విస్తరించడం పై దృష్టి పెట్టాలని నిర్ణయించారు. మండల, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పడితే ప్రజల సమస్యలను త్వరగా స్పందించవచ్చని.. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మొత్తానికైతే జనసైనికులు జోష్ నింపే వార్త చెప్పారు పవన్ కళ్యాణ్. ఇప్పటివరకు జనసేనకు గ్రామస్థాయిలో కమిటీలు లేవు. అయితే ఈ కమిటీల ద్వారా స్థానిక సంస్థల్లో కొన్ని పదవులు దక్కించుకోవాలన్నది పవన్ ప్లాన్.

# ఓఆర్ ఆర్ అడుగులు...

**గుంటూరు :** అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుపై కీలకమైన అప్ డేట్ వచ్చింది. ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామాల నుంచి 3ఏ ప్రతిపాదనలు జాతీయ రహదారుల సంస్థ అధికారులకు చేరాయి. కృష్ణా జిల్లా నుంచి కూడా ప్రతిపాదనలు అందనున్నాయి. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును ఏలూరు, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల మీదుగా నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓఆర్ఆర్ వెళ్లే గ్రామాల నుంచి ప్రతిపాదనలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లా నుంచి ప్రతిపాదనలు ఢిల్లీకి చేరాయి. ఒకట్రెండు రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణా జిల్లా నుంచి కూడా ప్రతిపాదనలు జాతీయ రహదారుల సంస్థకు చేరనున్నాయి. ఆ తర్వాత కొన్ని దశల అనంతరం భూసేకరణ ప్రక్రియ చేపట్టనున్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి మరో అప్ డేట్ వచ్చింది. ఏపీ రాజధాని అమరావతి ని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా అమరావతి రైల్వే లైన్, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు , అమరావతి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, అమరావతి క్రికెట్ స్టేడియం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపడుతున్నారు. వీటికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) విషయంలో కీలకమైన అడుగు పడింది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలలో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జిల్లాలలోని 23 మండలాల పరిధిలోని 97 గ్రామాల మీదుగా వెళ్లేలాఅమరావతి ఔటర్ రింగ్ రోడ్డును డిజైన్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల నుంచి అధికారులు ప్రతిపాదనలు స్వీకరిస్తున్నారు.ఈ క్రమంలోనే తాజాగా ఎన్టీఆర్ జిల్లా నుంచి 3ఏ ప్రతిపాదనలు జాతీయ రహదారుల అధికారుల వద్దకు చేరాయి. కృష్ణా జిల్లా నుంచి ప్రతిపాదనలు రానున్నాయి. ఈ నేపథ్యంలో మరికొన్ని దశలు పూర్తి అయితే.. భూసేకరణ మొదలుపెట్టాలని అధికారులు



భావిస్తున్నారు.మరోవైపు 190 కిలోమీటర్ల పొడవుతో అమరావతి రాజధాని చుట్టూ ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలని ప్రణాళికలు రచించారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు డీపీఆర్ సైతం ఇప్పటికే ఢిల్లీలోని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఔఊంఎ) వద్దకు చేరింది. 97 గ్రామాల మీదుగా ఓఆర్ఆర్ వెళ్లనుంది. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి మైలవరం, కంచికచర్ల,, జి.కొండూరు, వీరులపాడు మండలాల మీదుగా ఓఆర్ఆర్ వెళ్తోంది. ఈ మండలాల పరిధిలోని 18 గ్రామాల్లో ఓఆర్ఆర్ నిర్మాణం జరగనుంది. ఈ నేపథ్యంలో ఓఆర్ఆర్ నిర్మాణంపై ఇప్పటికే ఆరు గ్రామాల ప్రతిపాదనలు అధికారులకు చేరాయిఅయితే ప్రతిపాదనల్లో కొన్ని లోపాలు ఉన్నాయనే కారణంతో ఔఊ అధికారులు వెనక్కి పంపారు. దీంతో రెవెన్యూ అధికారులు వాటిని సరిచేసి, మరికొన్ని గ్రామాల ప్రతిపాదనలను చేర్చి 3ఏ ప్రతిపాదనలు ఔఊ అధికారులకు పంపించారు. భూమి వివరాలు, సర్వే నంబరులో ఎంత ఉంది.. రహదారి నిర్మాణం కోసం ఎంత భూమిని తీసుకుంటున్నారనే వివరాలు అందులో ఉన్నాయి. ఈ ప్రతిపాదనలను జాతీయ రహదారుల సంస్థ అధికారులు పోర్టల్‌లో నమోదు చేస్తారు. అనంతరం దిల్లీలోని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కార్యాలయానికి.. రోడ్లు, ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ అధికారులకు పంపిస్తారు.

# మన్యం కాఫీకి భలే భలే డిమాండ్

**విశాఖపట్టణం :** మన్యం కాఫీకి అంతర్జాతీయంగా పేరున్న విషయం తెలిసిందే. కానీ రైతులకు సరైన ధర దక్కడం లేదని ఆందోళనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాఫీ కొనుగోలు ధరలను పెంచుతూ రైతులకు తీపి కబురు అందించింది మన్యం ఐటీడీఏ సంస్థ. ఈ మేరకు కాఫీ రకాన్ని బట్టి కిలోకి రూ. 10 నుంచి రూ. 50 మధ్యలో పెంచారు. అంతేకాకుండా ఇంటి వద్దే కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేశారు. ఇక కాఫీ సేకరించిన డబ్బులను రైతుల ఖాతాల్లో 24 గంటల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లోని మన్యం ప్రాంతంలో పండే కాఫీ.. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందింది. కాఫీ సాగుకు అనుకూలమైన చల్లని వాతావరణం ఉండటంతో.. మన్యం ప్రాంతంలో కాఫీ సాగు విస్తీర్ణం పెరుగుతూ వస్తోంది. అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో.. దాదాపు 1.50 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతోందని గణాంకాలు చెబుతున్నాయి. ఇక్కడి కాఫీ రైతులు ఏటా సుమారు 17 వేల మెట్రిక్ టన్నుల కాఫీ గింజలను విక్రయిస్తారు. అయితే కాఫీ గింజల కొనుగోలులో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంటకు సరైన ధర రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాఫీ రైతులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది.2025-26 ఈ ఆర్థిక సంవత్సరానికి కాఫీ కొనుగోలు ధరల్ని పెంచినట్లు గిరిజన సహకార సంస్థ (ఐటీడీఏ) ప్రకటించింది. ఈ మేరకు బుధవారం (నవంబర్ 19) విశాఖలో జరిగిన అపెక్స్ కమిటీ సమావేశంలో ఈ



నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ కాఫీ ధరల్ని దృష్టిలో ఉంచుకుని ధరలను పెంచారు.కాఫీ రకాన్ని బట్టి కొనుగోలు ధరలను పెంచింది గిరిజన సహకార సంస్థ. అందులో భాగంగా కిలోకి రూ. 10 నుంచి రూ. 50 వరకు పెంచారు. కిలో అరెబికా పార్చ్‌మెంట్ కాఫీ రకంపై.. రూ. 450 పెంచారు. ఇక అరెబికా చెర్రీకి రూ. 270, రోబస్టా చెర్రీకి రూ. 170 పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా కాఫీ సేకరణకు ఏజెన్సీలో ఉన్న మారుమూల ప్రాంతాలకూ తమ సిబ్బంది వెళ్తారని జీసీసీ ఎండీ కల్పన కుమారి వెల్లడించడం గమనార్హం.కాఫీ రైతుల ఇంటి వద్దే ఎలక్ట్రానిక్ కాంటాతో కచ్చితమైన తూకంతో పంటను సేకరిస్తామని వివరించారు. అంతేకాకుండా కాఫీ కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు.. రైతు బ్యాంకు ఖాతాల్లో 24 గంటల్లో జమ చేస్తామని తెలిపారు. కాగా, తాము ప్రకటించిన ధరల కంటే తక్కువకు విక్రయించి నష్టపోవద్దని కాఫీ రైతులకు కల్పన కుమారి కోరారు. ఈ మేరకు పెంచిన ధరలపై గిరిజన రైతుల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఇంతకుముందు రైతులు తమ కాఫీ పంటను అమ్మాలంటే.. అరకు, పాడేరు ప్రాంతాలకు వెళ్లి రావాల్సి వచ్చేది. ఇప్పుడు ఇంటి వద్దే సేకరిస్తే.. రైతులకు వ్యయప్రయాసల నుంచి ఉపశమనం లభిస్తుంది.నాణ్యతలో మేటిగా ఉన్న మన్యం కాఫీ గింజలకు బెంగళూరు కాఫీ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. గత సంవత్సరం మన్యం నుంచి పంపిన కాఫీ పాచ్‌మెంట్ గింజలకు.. కిలో రూ. 500 ధరతో వ్యాపారం జరిగినట్లు సమాచారం.

## జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు

-మొదటిపేజీ తరువాయి

25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలి. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలి. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దు. పౌరులకు చెందిన అన్ని వివరాలూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలి. సుపరిపాలన లో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలి. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా రూపొందించాలి అని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు

## రైతే రాజు.. ఏపీ నినాదం ఇదే

-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్ధతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టామన్నారు. వ్యవసాయ రంగంలో పెనుమార్పులు తీసుకురావడం ద్వారా రైతుల సాగును లాభసాటి చేసేందుకు ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ నుంచి 29వరకూ "రైతన్నా మీకోసం" పేరుతో కార్యక్రమాలు చేపడతున్నామని, డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు నిర్వహిస్తామని తెలిపారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా రైతు నిలబడేలా, వ్యవసాయం కొనసాగించేలా ఒక వ్యవస్థ ఉండాలి. రైతుకి భరోసా ఇవ్వగల శాశ్వత పరిష్కారాన్నిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకువస్తున్నారు. ఆ నిర్ణయమే 'రైతన్న మీకోసం' కార్యక్రమం అని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉండటంతో, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. రైతు బలపడితేనే గ్రామం బలపడుతుంది. గ్రామం బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది. అందుకే ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని తెలిపారు. రైతు ఆదాయం పెంపు, ఇన్‌పుట్ వ్యయాల తగ్గింపు, పంటలకు హామీ ధర, ప్రకృతి విపత్తుల్లో రక్షణ, మార్కెట్ స్థిరీకరణ, శిక్షణ, సాంకేతిక మార్గదర్శకత వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తున్నట్టు మంత్రి వివరించారు. అందుబాటు లోన్లు, పంట బీమా, నీటి వనరుల మెరుగుదల, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, రైతు సేవా కేంద్రాల బలపరచడం వంటి చర్యలు రైతు కుటుంబాల అభివృద్ధి వైపు స్పష్టమైన అడుగులని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు స్వయం సమృద్ధి సాధించే పరిస్థితులను క్రమబద్ధంగా సృష్టిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పంచసూత్రాలను ప్రతి రైతు ఇంటికి వెళ్లి, కనీసం 20 నిమిషాల పాటు వివరించేందుకు పెద్దస్థాయి కార్యక్రమం చేపట్టామని మంత్రి వెల్లడించారు. ఈ పంచసూత్రాలు ఏమిటి? రైతుకి ఎలా మేలు జరుగుతుంది? భవిష్యత్తులో ఎలా స్థిర ఆదాయం వస్తుంది? ఏ ఇబ్బందులు లేకుండా వ్యవసాయం ఎలా ముందుకు సాగుతుంది? అనే విషయాలు ప్రతి రైతుకు స్పష్టంగా చెప్పడం మా లక్ష్యమని తెలిపారు. నీటి పారుదల, రైతు అభివృద్ధికి మొదటి అస్త్రం అని, వ్యవసాయం చేయాలంటే ముందుగా నీరు అవసరం. నీరు లేకపోతే రైతు కష్టమే. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటి రంగాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నారని వివరించారు. నందమూరి తారక రామారావు, సీఎం చంద్రబాబు ల హయాంలో నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని, వారి కృషి వలనే అనేక ప్రాజెక్టులు పూర్తయ్యాయని, మిగిలినవన్నీ వేగంగా సాగుతున్నాయని, రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవనిగడ్డ ఎమ్మెల్యే డా. మండలి బుద్ధప్రసాద్, వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటర్ బీ.రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమీషనర్ మంజీర్ జిలానీ సామూన్, కృష్ణా జిల్లా జేసీ ఎం. నవీన్, ఆర్టీస్ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఆంగ్రూ ప్రతినిధులు శివన్నారాయణ, దుర్గా ప్రసాద్, విజ్ఞాన్ కృషి కేంద్ర సీనియర్ సైంటిస్ట్ డా.డి. సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## కోటిసంతకాల సేకరణ విజయవంతం..

-మొదటిపేజీ తరువాయి

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకు వచ్చింది. చాలా చోట్ల 60-70 శాతం పనులు పూర్తయ్యాయి. పేద పిల్లలు డాక్టర్లు అవుతారని ప్రజలు ఆశించారని పెద్దిరెడ్డి తెలిపారు. మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజి పై కుక్కలు మొరుగుతూ ఉంటాయి. రూ.70కోట్లు పైగా ఖర్చు చేశారు ఇప్పటి వరకు రూ. 27 కోట్లు బిల్లులు చెల్లించారు అని వ్యాఖ్యానించారు. టిడిపి ప్రభుత్వం చేసే అవినీతి చాలా పెద్దది. దానిపై దృష్టి మళ్లించడానికి మాపై బురద చల్లుతున్నారు. సర్పంచ్ నుంచి కిందిస్థాయి నాయకులు కూడా విమర్శలు చేసే స్థితికి చేరుకున్నారు అని మండిపడ్డారు. జిల్లాలో తమ గురించి ఎవరిని అడిగినా తాము చేసిన సేవల గురించి చెబుతారని ఆయన పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వం పూర్తిచేయాలి. పేద వర్గాల పిల్లలు డాక్టర్లు అయ్యేందుకు ప్రభుత్వాలు సహకరించాలని పెద్దిరెడ్డి అన్నారు.

## గత ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసింది

-మొదటిపేజీ తరువాయి

మనమంతా అక్కడికి వెళతాం. కానీ గత ప్రభుత్వ హయాంలోని టీటీడీ బోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారు. మన భక్తిని వారు ఒక అవకాశంగా చూశారు" అని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వడం ద్వారా ప్రతి భక్తుడు మోసపోయాడని ఆయన అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 10.97 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, అంటే ప్రతిరోజూ సగటున 60 వేల మంది తిరుమల వచ్చారని పవన్ గుర్తుచేశారు. సామాన్యుల నుంచి రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత స్థాయి వ్యక్తుల వరకు అందరూ దర్శించుకునే పవిత్ర క్షేత్రంలో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన పవిత్రమైన నమ్మకాన్ని వారు పూర్తిగా విచ్ఛిన్నం చేశారని పవన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కమలం గూటికి కేశినేని నాని

**విజయవాడ :** విజయవాడ మాజీ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని తిరిగి రాజకీయంగా యాక్టివ్ కావాలని భావిస్తున్నట్లుంది. తన సోదరుడు కేశినేని శివనాథ్ పై ఇటీవల కాలంలో సొంత పార్టీ నేతల నుంచి వస్తున్న విమర్శలతో ఆయన మరొకసారి రాజకీయంగా తానేంటో చూపాలనుకుంటున్నారు. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే కేశినేని నాని గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరినప్పటికీ, ఆయన ఇప్పుడు మనసు మార్చుకుని బీజేపీ లో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. పదేళ్ల పాటు పార్లమెంటు సభ్యుడిగా ఉన్న కేశినేనినాని ఢిల్లీలో తనకున్న పరిచయాలతో త్వరలోనే బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. విజయవాడ పార్లమెంటుకు 2024, 2019 ఎన్నికల్లో గెలిచిన కేశినేని నాని ఏనాడూ పెద్దగా విమర్శలు ఎదుర్కొనలేదు. ఇప్పుడు తన సోదరుడితో పోల్చుకుంటే కేశినేనినాని బెటర్ అన్న పేరును బెజవాడ ప్రాంతంలో తెచ్చుకున్నారు.దీంతో కేశినేని నాని మరోసారి విజయవాడ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ఇటీవల బీజేపీ కేంద్ర నాయకత్వంలోకి టచ్ లోకి వెళ్లిన కేశినేని నాని హస్తిన కు వెళ్లి పార్టీ కండువా కప్పుకోవాలని సిద్ధమవుతున్నారని తెలిసింది. అన్నీ అనుకూలిస్తే వచ్చేఏడాది ఆరంభంలోనే ఆయన కమలం తీర్థం పుచ్చుకునే అవకాశాలున్నాయని చెబుతన్నారు. ఈ మేరకు ఆయన సన్నిహితులకు కూడా ఈ సమాచారం చెప్పినట్లు తెలిసింది.. విజయవాడ అంటే ప్రేమ అని పిచ్చి అని కేశినేని నాని గతంలో ఒక సందర్భంలో తెలిపారు. విజయవాడ అంటే ప్రేమతోనే తాను రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సేవ చేయడానికి ముందుంటానని తెలిపారు. అయితే సేవ చేయాలంటే రాజకీయాలు అవసరమని గుర్తించిన కేశినేని నాని త్వరలోనే బీజేపీ జెండా పట్టుకుని తిరిగే అవకాశాలున్నాయంటున్నారు.

# ప్రజల ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిష్కరించాలి

**– జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 99 ఫిర్యాదుల స్వీకరణ**

**– సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్**





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం నవంబర్ 24 :** పోలీసు శాఖ నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచే వచ్చే ఫిర్యాదులను చట్టపరిధిలో వెంటనే పరిష్కారం చూపాలని ప్రజలకు న్యాయం చేయాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (PGRS) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రజల నుండీ మొత్తం 99 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు."ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నిర్దేశిత సమయంలోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి," అని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ జగదీష్ "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో అనంతపురం జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు."ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ స్టేడియం ను సుందరంగా తయారు చేయండి

**– ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధిపై సమీక్షా సమావేశం**

**– నమూనా చిత్రాలు పరిశీలించిన ఎంపీ కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు**




**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 24:** ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ను క్రీడలకు అనుకూలంగా సుందరంగా తయారు చేయాలని ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధి, పునరుద్ధరణ పనులపై సోమవారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలోని శాప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, శాప్ ఎమ్.డి భరణి తో పాటు శాప్ , డైరెక్టర్లు, అధికారులు, ఆర్కిటెక్చర్లు పాల్గొన్నారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియం, బందర్ రోడ్ లోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం, పశ్చిమ నియోజకవర్గం విద్యాధర పురం మున్సిపల్ క్రీడా ప్రాంగణాలను పూర్తిగా పరిశీలించినట్లు ఆర్కిటెక్చర్లు తెలిపారు. అలాగే ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం పునరుద్ధరణకు సంబంధించిన నమూనా చిత్రాలను ప్రదర్శించి వివరాలు తెలియజేశారు. ఎంపీ కేశినేని శివనాథ్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు దానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేయటంతో పాటు కొన్ని మార్పులు చేయాల్సిందిగా సూచించారు. ఇందిరా గాంధీ స్టేడియానికి సంబంధించి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆధునిక సదుపాయాల ఏర్పాటు, క్రీడాకారులకు అవసరమైన వసతుల విస్తరణ, స్థానిక క్రీడా కార్యకలాపాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.

ఈ సమావేశంలో నగరంలోని స్టేడియాలను అభివృద్ధి చేసేందుకు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. అలాగే ఈ స్టేడియాల అభివృద్ధికి సంబంధించిన సమగ్ర నివేదికలు త్వరితగతిన సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్, అడ్మిన్స్ట్రేటివ్ ఆఫీసర్ రమావత్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మునిశేఖర్, డి.ఎస్.డి.వో కాకర్ల కోటేశ్వరరావు, ఆర్కిటెక్చర్లు వడ్లమూడి శ్రీ హర్ష, రామ్ కిరణ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే డ్రైడే కార్యక్రమాలు కొనసాగించాలి

**– : అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, సచివాలయాలు, దేవాలయాలు, ఆర్టీసీ బస్టాండ్లు ప్రాంతాల్లో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లను కట్టించాలి**

**– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అంకుశం న్యూస్ అనంతపురం, నవంబర్ 24 :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జిల్లా వాటర్ & శానిటేషన్ మిషన్ కమిటీ మీటింగ్ ను ఆర్.డబ్ల్యు.ఎస్, డిపిఓ, జడ్పి, అగ్రి, హెచ్.ఎల్.సి, డ్వామా, మైనర్ ఇరిగేషన్, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, సచివాలయాలు, దేవాలయాలు, ఆర్టీసీ బస్టాండ్లు ప్రాంతాల్లో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లను కట్టించాలన్నారు. ఇందుకోసం మరువుదొడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. ప్రతి పంచాయతీలోనూ రెండు చొప్పున వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు చేసుకుని వాటిని పూర్తిచేయాలన్నారు. ఆయా మండలాల పరిధిలో ఎన్ని గ్రామాల్లో ఎన్ని బోర్ వెల్స్ మరమ్మతులు చేపట్టాల్సి ఉంది అనేది జాబితా సిద్ధం చేసి వాటి మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లాలోని 60 గ్రామాల్లో వ్యక్తిగత సోక్ పిట్లు కోసం అడ్మిన్ శాంక్షన్ లను తీసుకొని గ్రౌండ్ చేసి డిసెంబర్ 20 నాటికి అన్నిచోట్ల సోక్ పిట్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. మరో 100 గ్రామాల్లో వ్యక్తిగత సోప్ పిట్లకు సంబంధించి జనవరి నెల మూడవ శనివారం నాటికి అడ్మిన్ శాంక్షన్ లను తీసుకోవాలని, ఫిబ్రవరి 20వ తేదీ నాటికి వాటిని గ్రౌండ్ చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే డ్రైడే కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, జిల్లాలోని 577 పంచాయతీలలో ప్రతి పంచాయతీలను ఒక గార్బేజ్ పాయింట్ ప్రాంతాన్ని గుర్తించి అక్కడ చెత్తను పూర్తిగా తొలగించాలన్నారు. బయట ఎక్కడ కుప్పల మాదిరిగా చెత్త కనిపించేందుకు వీలులేదని, వచ్చే ఆరు నెలలలోపు ఈ కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం చేపట్టి చెత్తను తొలగించాలని, ఇందుకోసం డ్వామా అధికారులతో డిపిఓ సమన్వయం చేసుకొని పనిచేయాలని, గార్బేజ్ తొలగించిన ప్రాంతాల్లో మొక్కలను నాటాలని ఆదేశించారు. చెత్తను బయట వేయకుండా చూడాలని, ప్రతి శుక్రవారం ఆయా పంచాయతీలలో గార్బేజ్ తొలగించిన ఫోటోలను పంపించాలన్నారు.

– ఈ సమావేశంలో ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్ఈ సురేష్, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 24:** విద్యార్థులకు అంటువ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సి.హెచ్.ఓ శివప్రసాద్ సూచించారు. రాప్తాడు లోని బీసీ బాలుర వసతి గృహాన్ని డాక్టర్ శివకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సందర్శించారు. సిహెచ్ఓ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు ఆహారము తీసుకొనే ముందు చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. ప్రతి రోజు ఉదయాన్నే స్నానం స్నానం చేసి ఉతికిన దుస్తులు ధరించాలన్నారు. నిర్వాహకులు విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళలో వేడి పదార్థాలను మాత్రమే తయారుచేసి పెట్టాలన్నారు. ఏఎన్ఎం ఝాన్సీ మాట్లాడుతూ దోమలు కుట్టకుండా జాగ్రతలు తీసుకుంటూ దోమతెరలను వాడాలన్నారు. శుభ్రమైన నీటిని తాగడం వల్ల అనారోగ్యాలు దరిచేరవన్నారు. అవసరమయిన విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గోవిందరెడ్డి, ఆశా కార్యకర్తలు గాయత్రి, చంద్రకళ పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**– అధికసంఖ్యలో పాల్గొన్న జిబిఆర్ విద్యార్థులు**







**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 24:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడామంత్రిత్వ శాఖ మేరా యువభారత్ తూర్పుగోదావరి జిల్లా మేరా భారత్, జిబిఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సంయుక్తంగ అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలలో భాగంగా అనపర్తి రైల్వే స్టేషన్ నుండి జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమం దేవీ చౌక్ వరకు యూనిటీ మార్చి నిర్వహించారు. అనంతరం దేవీ చౌక్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి సర్దార్ పటేల్ దేశ సేవ దేశ ఐక్యత దేశభక్తి మొదలైన అంశాలను విద్యార్థులను ఉద్దేశించి శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి గారు ప్రసంగించారు ఈ మార్చ్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ్ కుమార్ మండల తహసిల్దార్ అనిల్ కుమార్ మండల అభివృద్ధి అధికారి మండల రామకృష్ణారెడ్డి డిగ్రీ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సి ఫాల్స్ డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి , పిఆర్ ఎల్ స్వామి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆనందరావు అధ్యాపకులు దుర్గాప్రసాద్ ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు తదనంతరం జిబిఆర్ కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించిన ఆత్మ నిర్భర భారత్ లో భాగంగా సమావేశం ఏర్పాటు చేసినారు ఈ సమావేశంలో డైరెక్టర్లు డివిఆర్ఏ పాపిరెడ్డి కె హరినాథ్ రెడ్డి తహసిల్దార్ అనిల్ కుమార్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ్ కుమార్ జిల్లా కోఆర్డినేటర్ గోపి జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సి ఫాల్స్ పి ఆర్ ఎల్ స్వామి ,ఎన్ పి అబ్బాయి రెడ్డి తదితరులు ప్రసంగించారు ఇంటర్, డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని సాంస్కృతిక మరియు దేశభక్తి గేయాల ఆలాపనతో ఈ కార్యక్రమాన్ని ముగించారు

## ప్రముఖ బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర కన్నుమూత



ప్రముఖ బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం ముంబయిలో తుదిశ్వాస విడిచారు. అక్టోబరు 31న అనారోగ్యం పాలవగా, ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో సోమవారం ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు. 300కుపైగా చిత్రాల్లో నటించారు. బాలీవుడ్ హీ మ్యాన్‌గా పేరుతెచ్చుకున్నారు. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్న ధర్మేంద్ర.. 1980లో హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు.

## కర్ణాటకలో సీఎం మారనున్నారా..?

## - సిద్ధూ సరికొత్త వ్యాఖ్యలు



కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కొత్త చర్చకు తెరతీసేలా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయిస్తే.. ఐదేళ్లు సీఎంగా కొనసాగుతానని అన్నారు. సీఎం మార్పుపై తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వంపై ఆధారపడి ఉందని వెల్లడించారు.

## ఘనంగా ముగిసిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు

**– సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజుకు సత్కారం**




**అంకుశం ప్రతినిధి అనంతపురం నవంబర్ 24 :**మల్లె తీగ సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు ఆదివారం రాత్రి ఘనంగా ముగిసాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీ షా ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరై రచయితలు, కార్టూనిస్ట్ లు, కవులు, గాయకులు పలువురిని కలెక్టర్ సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా పండితులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతి రావు ( బాషా ప్రవీణ) ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు కలిమి శ్రీ (మల్లె తీగ), సీనియర్ జర్నలిస్ట్ యేమినేని వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## షష్ఠి మహోత్సవం లో బాగంగా జరిగే కావిడి ఊరేగింపును ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 24:** అనపర్తి వీర్రాజు మామిడిలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో షష్ఠి మహోత్సవం సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లను దర్శించుకొని,కావిడి మోసి,కావిడి ఊరేగింపును ప్రారంభోత్సం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి టౌన్ కూటమి నాయకులు, సుబ్రహ్మణ్యేశ్వర మాలధరించిన స్వాములు, అధికసంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. ప్రతీ సంవత్సరం భక్తులు పెరగడం దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేయడం ఆలయకమిటి అంచనా వేయడంలో వారికి వారే చాటిఅనిచెప్పాలి. ఎక్కడా ఏరకమైన ఇబ్బందులు లేకుండా పురవీధుల్లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఊరేగింస్తూ దారిపొడవునా ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటూ వచ్చిన భక్తులకు ఇబ్బందులు లేకుండా ఊరేగింపు కూడా వచ్చేవారికి గ్రామ దేవత బాపనమ్మగుడివద్ద కి వచ్చేసరికి వాటర్, చల్లటి మజ్జిగ ఏర్పాటు చేసి ఊరేగింపు అనంతరం టిటిడి కళ్యాణ మంటపం లో అన్నప్రసాదం ఏర్పాట్లుచేసి ఈరోజు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తిచేసారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**– అధికసంఖ్యలో పాల్గొన్న జిబిఆర్ విద్యార్థులు**





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 24:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడామంత్రిత్వ శాఖ మేరా యువభారత్ తూర్పుగోదావరి జిల్లా మేరా భారత్, జిబిఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సంయుక్తంగ అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలలో భాగంగా అనపర్తి రైల్వే స్టేషన్ నుండి జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమం దేవీ చౌక్ వరకు యూనిటీ మార్చి నిర్వహించారు. అనంతరం దేవీ చౌక్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి సర్దార్ పటేల్ దేశ సేవ దేశ ఐక్యత దేశభక్తి మొదలైన అంశాలను విద్యార్థులను ఉద్దేశించి శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి గారు ప్రసంగించారు ఈ మార్చ్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ్ కుమార్ మండల తహసిల్దార్ అనిల్ కుమార్ మండల అభివృద్ధి అధికారి మండల రామకృష్ణారెడ్డి డిగ్రీ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సి ఫాల్స్ డాక్టర్ ఎన్.పి అబ్బాయి రెడ్డి , పిఆర్ ఎల్ స్వామి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆనందరావు అధ్యాపకులు దుర్గాప్రసాద్ ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు తదనంతరం జిబిఆర్ కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించిన ఆత్మ నిర్భర భారత్ లో భాగంగా సమావేశం ఏర్పాటు చేసినారు ఈ సమావేశంలో డైరెక్టర్లు డివిఆర్ఏ పాపిరెడ్డి కె హరినాథ్ రెడ్డి తహసిల్దార్ అనిల్ కుమార్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ్ కుమార్ జిల్లా కోఆర్డినేటర్ గోపి జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సి ఫాల్స్ పి ఆర్ ఎల్ స్వామి ,ఎన్ పి అబ్బాయి రెడ్డి తదితరులు ప్రసంగించారు ఇంటర్, డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని సాంస్కృతిక మరియు దేశభక్తి గేయాల ఆలాపనతో ఈ కార్యక్రమాన్ని ముగించారు

# అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీనాథ్, నామినేషన్లు దాఖలు







- అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక..!
- ఏడిసిఏ నూతన కమిటీకు ఒకటే ప్యానల్ నామినేషన్
- ఈనెల 29న ఎన్నిక ధ్రువీకరణ పత్రాలు

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం నవంబర్ 24:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు అనుబంధంగా పనిచేస్తున్న గత 60 సంవత్సరాలకు పైగా జిల్లాలో క్రికెట్ అసోసియేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు అసోసియేషన్ సభ్యులతో మంచు ఫెర్రర్ సీనియర్ క్రికెటర్ శ్రీనాథ్ సంప్రదింపులు జరిపి అందరి అభిప్రాయాలను తీసుకొని కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు అనంతపురంలోని సీనియర్ క్రికెటర్ శ్రీనాథ్ ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు శ్రీనాథ్ అనంతపురం జిల్లాకు వివిధ క్రికెట్ జట్లకు కెప్టెన్గా వ్యవహరించారు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కు ప్రాతినిధ్యం వహించారు అంతేకాకుండా స్పోర్ట్స్ కోటాలో సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం పొంది పలు క్యాటగిరిలో పనిచేశారు ఇటీవలనే సెంట్రల్ ఎక్సైజ్ ఉద్యోగానికి రాజీనామా చేసి సొంతంగా హైదరాబాదులో ఐటీ కంపెనీని ఏర్పాటు చేశారు .అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ (ఏడిసిఏ) ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ నేటితో పూర్తయింది. అనంతపురం జిల్లా నూతన కార్యవర్గం కీలక పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా రిటైర్డ్ ఆర్డీవో బీ.ఆర్.ఈశ్వర్ వ్యవహరించారు ఎన్నికైన వారిలో శ్రీనాథ్ (అధ్యక్షులు), ఎ.యుగేందర్ రెడ్డి (కార్యదర్శి) నామినేషన్లు దాఖలు చేశారు. ఈ ఎన్నికలు అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కమిటీకి సంబంధించినవి

**ఏకగ్రీవంగా ఎన్నికైనవారు:**

అధ్యక్షులు: శ్రీనాథ్కార్యదర్శి: యుగాంధర్ రెడ్డిఉపాధ్యక్షులు: నూర్ మహమ్మద్లిజాయింట్ సెక్రటరీ: సర్దార్ వాలి ట్రెజరర్: మురళి కృష్ణ కౌన్సిలర్: ఆన్సర్

అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ (ఏడిసిఏ) అనంతపురం జిల్లా క్రికెట్ పాలక మండలి ఇది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)కి అనుబంధంగా మూడు సంవత్సరాలు పాటు అనుసరిస్తుంది.







నామినేషన్ కార్యక్రమంలో జిల్లాలోని మండల కమిటీ సభ్యులు హాజరై నూతన సభ్యులకు మద్దతు పలికారు ఈనెల 29న జరిగే జనరల్ బాడీ సమావేశంలో అధికారికంగా ఎన్నికల అధికారి ప్రకటిస్తారు అనంతరం మూడు సంవత్సరాల పాటు ఈ నూతన కార్యవర్గం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తుంది

# పోలీస్ శిక్షణ కళాశాలను సందర్శించిన డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి

**అంకుశం క్రైమ్ న్యూస్అనంతపురం, నవంబర్ 24 :** అనంతపురం నగరంలోని పోలీస్ శిక్షణ కళాశాలను ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్బీఎస్ఎన్ఏఏ) డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి ఐ.ఏ.ఎస్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి సోమవారం ఎల్బీఎస్ఎన్ఏఏ డైరెక్టర్ నగరంలోని పోలీస్ శిక్షణ కళాశాలను సందర్శించి, అక్కడ ఉన్న పరిపాలన కార్యాలయాన్ని, వివిధ విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. 1917లో ఏర్పాటు చేసిన పిటిసి చరిత్ర, కళాశాలలో ఉన్న వసతి సౌకర్యాలు, శిక్షణ ఇచ్చే విధానం, ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ ఇచ్చారు, కంప్యూటర్ ల్యాబ్, 9 నెలల శిక్షణ అంటే అందులో ఫిజికల్ శిక్షణ, క్లాస్ రూమ్ శిక్షణ ఎంత సమయం ఉంటుంది.. ప్రతి వారంలో ఎన్ని గంటలు శిక్షణ ఉంటుంది, తదితర అన్ని వివరాలను పిటిసి వైస్ ప్రిన్సిపాల్, కోర్సు డైరెక్టర్ లతో డైరెక్టర్ ఆరా తీశారు. అనంతరం శిక్షణ అందించే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీఎస్ఎన్ఏఏ డైరెక్టర్ మాట్లాడుతూ పలు విషయాలకు



సంబంధించిన జ్ఞాన భాగస్వామ్యం (నాలెడ్జ్ షేరింగ్) చేసుకుని పోలీస్ శిక్షణ కళాశాల మరింత మెరుగైన పనితీరు అందించేందుకు అవసరమైన సూచనలను, దిశా నిర్దేశాన్ని అందించారు. రాబోయే రోజుల్లో అందించే కానిస్టేబుల్స్ శిక్షణకు సంబంధించి అమూల్యమైన సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్బీఎస్ఎన్ఏఏ) డైరెక్టర్



శ్రీరామ్ తరణికంటి నగరంలోని పోలీస్ శిక్షణ కళాశాలలో ఏ విధంగా శిక్షణలు జరుగుతున్నాయి, ఫీడ్బ్యాక్ తెలుసుకొనేందుకు ఇక్కడికి రావడం జరిగిందన్నారు. డైరెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకురావాలని తెలిపారు.

- ఈ కార్యక్రమంలో పిటిసి వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవన్, అవుట్డోర్ డి.ఎస్.పి రవీంద్ర రెడ్డి, కోర్సు డైరెక్టర్ మల్లికార్జున, ఇన్స్పెక్టర్లు రామాంజనేయులు, వేణుగోపాల్, ప్రతాపరెడ్డి, శిక్షణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత రక్తదాన శిబిరం విజయవంతం

## జనసేన పార్టీ నాయకులు డిష్ రాజు.

**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 24:** సత్య సాయిబాబా 100వ జన్మదిన వేడుకల సందర్భంగా ధర్మవరం పట్టణంలోని 13వ వార్డ్ యాదవ వీధిలో జనసేన పార్టీ నాయకులు డిష్ రాజు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, బట్టల పంపిణీ , అన్నదాన కార్యక్రమాలకు విశేష స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సత్యసాయి బాబా చేసిన మానవ సేవలు మరువలేనివని, ముఖ్యంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా లక్షలాది మందికి పూర్తిగా ఉచిత వైద్యం అందించారని వారు గుర్తుచేశారు. మానవ సేవే మాధవ సేవ అనే భావంతో ప్రజలకు నిత్యావసరమైన తాగునీరు అందించే



సేవా కార్యక్రమాలు సహా అనేక సేవలను సాయిబాబా గారు జీవితాంతం నిర్వహించారని తెలిపారు. బాబా ఎల్లప్పుడూ ప్రజల హృదయాలలో కొలువై ఉంటారని ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని, సాటి మనిషికి సహాయం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలకు చీరలను అందజేసి, రక్తదాన శిబిరంలో పాల్గొని 50 మంది రక్తదానం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలు అందజేశారు. తదుపరి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నదానం చేశారు. అదేవిధంగా డిష్ రాజు యాదవ వీధిలో నిర్మిస్తున్న వినాయకుని ఆలయానికి లక్ష రూపాయలు, అదేవిధంగా ఓడిసి మండలంలో నిర్మిస్తున్న శివాలయానికి 50 వేల రూపాయలు విరాళంగా చిలకం మధుసూదన్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు.

# రైతులు వ్యవసాయ శాఖ సలహాలను పాటించాలి

## -ఏడీఏ అల్తాఫ్ ఖాన్

**రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 24:** ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు చీడపీడలు తగలకుండా వ్యవసాయ శాఖ సలహాలను పాటించాలని ఏడిఏ అల్తాఫ్ ఖాన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా గొందిరెడ్డిపల్లి, హంపాపురం గ్రామపంచాయతీలలో మండల వ్యవసాయ అధికారి యస్.కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఏ డి ఏ అల్తాఫ్



అలీ ఖాన్ ఏపీసీఎన్ఎఫ్ లక్ష్మా నాయక్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం వివిధ రకాల పథకాలు మంజూరుతోపాటు ఎరువులు, క్రిమిసంహారక మందులు, సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు మంజూరు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మిడతల సీనయ్య, ఎంపీటీసీ జాఫర్, రైతులు వాటర్ షెడ్డు చైర్మన్ మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎజ్జే ఉజ్జీనేశ్వర్, నంబూరి మధు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ్ తరణికంటి కి ఘన స్వాగతం..





**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 24:**ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్(ఎల్బీఎస్ఎన్ఏఏ) డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి అనంతపురం పర్యటనకు విచ్చేశారు. సోమవారం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్(ఎల్బీఎస్ఎన్ఏఏ) డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి గారిని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, పిటిసి వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవన్, తదితరులు ఉన్నారు.

## పేద పురోహితునికి ఆర్థిక సాయం చేసిన మంత్రి సుభాష్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 24:** ఒక నిరు పేద పురోహితునికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు. రామచంద్రపురం కు చెందిన నందిగామ సూర్యనారాయణమూర్తి స్థానిక శివాలయంలో పూజారిగా పనిచేస్తున్నారు. ఆ శివాలయానికి దర్శనం నిమిత్తం వెళ్లిన మంత్రి సుభాష్ కు ఆ నిరుపేద పురోహితులు సూర్యనారాయణమూర్తి ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని తక్షణ సహాయంగా రూ.10 వేలు చెక్కును అందించారు. మంత్రి సుభాష్ ఔదార్యానికి పురోహితులు కృతజ్ఞతలు తెలిపి, ఆశీర్వదించారు.

## ప్రకాష్ కు నివాళులు అర్పించిన ఎంపీ హరీష్, ఎమ్మెల్యే వేగుళ్ల

చంద్రు వరప్రకాష్ మరణం టిడిపి పార్టీ కి తీరనిలోటు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 24:** గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ భౌతికకాయాన్ని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ సందర్శించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రకాష్ తండ్రి గోవిందరాజు ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## చట్టబద్ధమైన దత్తత శ్రేయస్కరం

- జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్




**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, నవంబరు 24:** ప్రతి సంవత్సరం నవంబర్ను దత్తత మాసంగా నిర్వహించాలని సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (CARA) సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, జిల్లాలో దత్తతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ రూపొందించిన దత్తత అవగాహన గోడపత్రికలను జాయింట్ కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ... అనాథలు, విడిచిపెట్టబడిన పిల్లలు (Abandoned) మరియు సరెండర్ చేసిన పిల్లలను కేవలం చట్టపరమైన ప్రక్రియల ద్వారా మాత్రమే దత్తత తీసుకోవాలని ప్రజలకు సూచించారు. CARA మార్గదర్శకాల ప్రకారం దత్తత ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ ద్వారా, గుర్తింపు పొందిన SAAల ద్వారా మాత్రమే చేయాల్సి ఉంటుందని, ఈ చట్టబద్ధ విధానం పిల్లల భవిష్యత్తు భద్రతకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ ఏడాది అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, భిన్న ప్రతిభావంతుల పిల్లల దత్తతను ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యక్రమాలను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, ఐసిడిఎస్ పీడీ ప్రమీల, డీఈఓ క్రిష్ణప్ప, డీఎంహెచ్వో మహేష్, డీసీపీఓతో పాటు ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ట్రస్ట్ బోర్డు నిర్ణయం తక్షణం విరమించుకోవాలి

శివకుమార్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు




**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 24:** శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో గిరిజనులకు కేటాయిస్తున్నటువంటి స్పర్శ దర్శనం విషయంలో మొన్న జరిగినటువంటి శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్లు మీటింగ్ లో వారు తీసుకున్న నిర్ణయం యావత్ గిరిజన జాతికి విస్మయం కలిగించిందని ఈ నిర్ణయం తక్షణం వెనక్కి తీసుకోవాలని %వీ%.శివకుమార్ నాయక్ %+యూా% రాష్ట్ర అధ్యక్షులు (గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం) డిమాండ్ చేశారు అనంతపురంలోని విద్యుత్ నగర్ లో ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం దేవస్థానంలో గత కొద్ది సంవత్సరాలుగా నెలకు ఒకసారి గిరిజనులకు స్పర్శ దర్శనం చేసుకునేందుకు అవకాశం కల్పించేవారు ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న ఈ గిరిజనులలో ఉప తెగలుగా ఉన్నటువంటి బంజారాలకు, చెంచులకు, ఎరుకులకు అవకాశం ఉండేదని మొన్న జరిగినటువంటి బోర్డు మీటింగ్లో కేవలం చెంచు కులానికి మాత్రమే స్పర్శ దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని తీర్మానించడం చాలా బాధాకరమైన విషయం అని పరోక్షంగా ఇది గిరిజనులు విడదీసే నిర్ణయమని కాబట్టి తక్షణం బోర్డు సభ్యులు పునరాలోచించి తమ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని తీసుకోవాలని దేవుని దగ్గర కూడా దేవుని దగ్గర కూడా కులాల వారిగా విభజించి గిరిజనులను కొంతమంది శ్రీశైలం ట్రస్ట్ బోర్డు లోని అగ్రకులాలకు చెందినవారు అనగదొక్కడం బాధాకరమైన విషయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు